ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 14.10.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అల్జీరియాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండో రోజు పర్యటన సందర్భంగా అల్జీరియా అధ్యక్షుడు అబ్దుల్ మజ్జిద్ టెబౌనేతో ద్వైపాక్షిక సమావేశం కొనసాగుతోంది.
2. భారత జాతీయ విద్యా విధానం - ప్రపంచవ్యాప్తంగా బాధ్యతాయుతమైన పౌరులను, విద్యార్థులలో సరైన దృక్పథాన్ని కల్పించే లక్ష్యంతో ఉందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.
3. 5వ జాతీయ జల అవార్డులు 2023ను ఈరోజు న్యూఢిల్లీలో ప్రకటించారు.
4. ఆర్థిక శాస్త్రంలో 2024 నోబెల్ బహుమతిని - అమెరికాకు చెందిన ఆర్థికవేత్తలు -డారన్ అసెమోగ్లు, సైమన్ జాన్సన్ జేమ్స్ రాబిన్సన్ గెలుపొందారు.

---------------------------

**EVE. PREZ-VISIT (EARLY)**

అల్జీరియాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండో రోజు పర్యటన సందర్భంగా అమరవీరుల స్మారక స్థూపం - మకామ్ ఎ చాహిద్ ను సందర్శించి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఫ్రెంచ్ వలసవాదానికి వ్యతిరేకంగా అల్జీరియా చేసిన

పోరాట జ్ఞాపకాలను భద్రపరిచే మౌద్జాహిద్ నేషనల్ మ్యూజియాన్ని కూడా రాష్ట్రపతి సందర్శించారు. అనంతరం ఎల్ మౌరాడియా ప్యాలెస్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘన స్వాగతం లభించింది. అల్జీరియా అధ్యక్షుడు అబ్దుల్ మజ్జిద్ టెబౌనేతో ద్వైపాక్షిక సమావేశం, ఇతర ప్రతినిధి స్థాయి చర్చలు కొనసాగుతున్నాయి. తర్వాత అల్జీరియన్ ఇండియా ఎకనామిక్ ఫోరమ్‌లో రాష్ట్రపతి ప్రసంగిస్తారు.

**NSD**

---------------------------

**DHARMENDRA INDIA-US SUMMIT**

భారత జాతీయ విద్యా విధానం - ప్రపంచవ్యాప్తంగా బాధ్యతాయుతమైన పౌరులను, విద్యార్థులలో సరైన దృక్పథాన్ని కల్పించే లక్ష్యంతో ఉందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఈ రోజు న్యూ ఢిల్లీలో యుఎస్-ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్య ఫోరమ్ నిర్వహించిన – భారత నాయకత్వ సదస్సు 2024లో మాట్లాడుతూ మంత్రి... దేశంలో ఐదవ సంవత్సరం జాతీయ విద్యావిధానం అమలు జరగడాన్ని ప్రశంసించారు. దేశంలో విశ్వవిద్యాలయాలను ప్రారంభించడానికి ప్రభుత్వం విద్యాసంస్థలను ఆహ్వానిస్తోందని ధర్మంద్ర ప్రధాన్ తెలిపారు. ప్రపంచ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని మంత్రి అన్నారు. మంత్రిత్వ శాఖ ఇప్పుడు నైపుణ్యంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యార్థుల స్థాయిని మెరుగుపరచడానికి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.

**NSD**

---------------------------

**WB-DOCTORS-MEET**

పశ్చిమ బెంగాల్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ పంత్, డాక్టర్ల సంఘం మధ్య ఈరోజు జరిగిన చర్చల్లో ఎలాంటి పరిష్కారం లభించలేదు. ఈ సమావేశంలో పశ్చిమ బెంగాల్ డాక్టర్స్ ఫోరమ్ అధ్యక్షుడు డాక్టర్ కౌశిక్ చాకి, పశ్చిమ బెంగాల్ హెల్త్ సర్వీస్ డాక్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఉత్పల్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

**NSD**

-----------------------------

**WB-PROTESTORS**

కాగా పశ్చిమ బెంగాల్ లో జూనియర్ డాక్టర్లు రేపు జరప తలపెట్టిన కార్నివాల్ 'ద్రోహో కార్నివాల్' ర్యాలీని ఉపసంహరించుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ పంత్ స్వాస్థ్య భవన్‌లో వైద్యుల సంఘంతో సమావేశమైన నేపథ్యంలో, ఈ మేరకు జూనియర్ వైద్యులకు ఈ-మెయిల్ పంపినట్లు పంత్ మీడియాకు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుని, కార్నివాల్ కొనసాసాగే మార్గంలో పోలీసులను మోహరించారు.

**NSD**

---------------------

**NATIONAL WATER AWARDS**

5వ జాతీయ జల అవార్డులు 2023ను ఈరోజు న్యూఢిల్లీలో ప్రకటించారు. ఉత్తమ రాష్ట్ర విభాగంలో మొదటి స్థానంలో ఒడిశా, రెండో స్థానంలో ఉత్తరప్రదేశ్ నిలిచింది. గుజరాత్, పుదుచ్చేరి సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచాయి. ఈ నెల 22న న్యూఢిల్లీలో జరిగే ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డులు ప్రదానం చేస్తారు. తొమ్మిది విభాగాల్లో ఉమ్మడి విజేతలతో సహా మొత్తం 38 మంది విజేతలకు అవార్డులు అందజేస్తారు. ఈ అవార్డు కింద - ప్రశంసా పత్రం ట్రోఫీతో పాటు నగదు బహుమతులు అందజేస్తారు. విలేఖరులకు ఈ వివరాలు తెలియజేస్తూ కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్... నీటి నిర్వహణ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంలో కృషి చేసిన విజేతలను అభినందించారు. జాతీయ స్థాయిలో నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు జల్ శక్తి మంత్రిత్వ శాఖ సమగ్ర ప్రచారాన్ని చేపడుతున్నదని కూడా మంత్రి చెప్పారు.

**NSD**

-----------------------

**REV NOBEL PRIZE ECONOMICS**

ఆర్థిక శాస్త్రంలో 2024 నోబెల్ బహుమతిని - అమెరికాకు చెందిన ఆర్థికవేత్తలు - డారన్ అసెమోగ్లు, సైమన్ జాన్సన్ జేమ్స్ రాబిన్సన్ గెలుపొందారు. ఆర్థిక వృద్ధిని పెంపొందించడం, అసమానతలను తగ్గించడం, సామాజిక సంస్థలలో చట్ట పాలన మెరుగుపరచడంలో ఆర్థిక వేత్తలు చేసిన కృషిని - రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ - ప్రశంసించింది. సంస్థాగత నాణ్యత – ప్రపంచ అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుందో తెలియజేప్పేందుకు చేసిన కృషికి గాను - ఈ అవార్డు అందజేస్తున్నారు.

ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం ఆర్థిక శాస్త్రంలో విశిష్ట కృషి చేసిన వారికి అవార్డు కింద 1.1 మిలియన్ అమెరికన్ డాలర్లు అందజేస్తారు.

**NSD**

----------------------

**KERALA-IMD ALERT**

కేరళలోని ఇడుక్కి, మలప్పురం, కోజికోడ్, వాయనాడ్ జిల్లాల్లో ఈరోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరో నాలుగు జిల్లాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. రానున్న రోజుల్లో ఆ రాష్ట్రంలో మరింత ఉధృతంగా వర్షాలు కురుస్తాయని కూడా తెలిపింది. రేపు మలప్పురం, కన్నూర్ జిల్లాలకు, బుధవారం ఐదు జిల్లాలకు, గురువారం తొమ్మిది జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ జారి చేశారు.

**NSD**

-----------------------

**GADKARI-BIOFUEL**

దేశవ్యాప్తంగా 400 ఎథానల్ బయో ఫ్యూయల్ బంక్ లు ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చేప్పారు. న్యూఢిల్లీలో ఈరోజు భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించిన 2024 బయో ఎనర్జీ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. మూడు భిన్న ఆటో మొబైల్ బ్రాండ్ల ద్వారా ఫ్లెక్స్ ఇంజన్

వాహనాలను తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. జీవ ఇంధనం దేశంలో చవకగా లభిస్తుందని గడ్కరి తెలిపారు.

**NSD**

------------------------------

**TEMPLE**

తెలంగాణలో దేవాలయాలపై దాడులు పెరగడం పట్ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సికింద్రాబాద్ లో దేవాలయంపై దాడిని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ దేవాలయం ధ్వంసానికి మానసిక వికలాంగులు , దొంగలు, కారణమని అంటూ ప్రభుత్వం తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. దేవాలయాలను ధ్వంసం చేయడానికి కొన్ని రోజుల నుంచి కొన్ని విచ్ఛిన్నకర శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇలా ఉండగా కిషన్ రెడ్డి పోలీస్ కమిషనర్ సీపీ. ఆనంద్ తో ఈ విషయంపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తానని అన్నారు. అవసరమైతే గవర్నర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇలా ఉండగా ధ్వంసమైన గుడి దగ్గర నిరసనకు దిగిన బీజేపీ నాయకురాలు మాధవీలత తదితరులను పోలీసుల అరెస్టు చేశారు. ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

**PN**

-------------------------

**దామగుండం**

తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా పుడూరు మండలం దామగుండం లో భారత నౌకాదళం రాడార్ కేంద్రం ఏర్పాటుకు సర్వం సిద్ధం అయ్యింది. నేవి రాడార్ ప్రాజెక్టు పనుల శంకుస్థాపన కోసం రేపు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ, నియోజకవర్గం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తో నేవి రాడార్ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ బీర్ సింగ్ లు కలిసి స్థాపన పనుల కార్యక్రమానికి భూమి పూజ చేయనున్నారు.

**PTC**

---------------------------------------------

**SANJIO::RZ EP-II 14.10.2024**
**REV NOBEL PRIZE ECONOMICS**

U.S.-based economists Daron Acemoglu, Simon Johnson, and James Robinson have won the 2024 Nobel Prize in Economics. It is for their groundbreaking research on how institutions shape prosperity. The Royal Swedish Academy of Sciences praised their work for highlighting the role of strong societal institutions in fostering economic growth, reducing inequality, and improving the rule of law. The award recognizes their contributions to understanding how institutional quality impacts global development.

The prestigious award, formally known as the Sveriges Riksbank Prize in Economic Sciences in Memory of Alfred Nobel, is the final prize to be given out this year and is worth 11 million Swedish **kronas** (1.1 million US dollar).

Acemoglu and Johnson are at MIT, while Robinson works at the University of Chicago.This year’s laureates have provided new insights into